అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 15 మార్చి 2024 పేజీలు : 04

పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూరా రెడ్డి

పల్లె సింధూరారెడ్డి

సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు

- టిడిపి శ్రేణుల సంబరాలు
- నేటి నుంచి ప్రచారం ప్రారంభం

వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా ప్రస్తుతం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భార్య అపర్ణారెడ్డిలు ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నది.

శ్రీసత్యసాయి, మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూరా రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. మాజీ మంత్రి, ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి కుమారుడైన పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి సతీమణి పల్లె సింధూరారెడ్డి. ఈ మె 2/08/1990లో అనంతపురంలో జన్మించారు. విద్యాభ్యాసం అంతా కేరళ రాష్ట్రంలో కొనసాగించింది. అమృత యూనివర్సిటీలో నానో టెక్నాలజీలో ఎంటెక్ గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె తల్లిదండ్రులు కేరళ మాజీ డిజిపి, నారెడ్ల శంకర్‌రెడ్డి, తల్లి సౌభాగ్య రాణి. ప్రస్తుతం సింధూరకు ఇద్దరు సంతానం కాగా విఎన్‌రెడ్డి, కుమార్తె వన్నలు ఉన్నారు. ఈమె మామ పల్లె రఘునాథరెడ్డి రాజకీయ ఉద్దండుడు కావడం విశేషం. రఘునాథరెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి మూడు సార్లు టిడిపి తరుపున పోటీ చేసి 2009, 2014లో విజయం సాధించారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేశారు. పుట్టపర్తి నియోజకవర్గ ఆవిర్భావం నుంచి పల్లెపల్లెకు పర్యటిస్తూ ప్రజాధరణను చూరగొన్ననేత ఈయన. ఈయన చీఫ్‌విప్‌గా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉంది. పుట్టపర్తి టికెట్ ఎప్పుడు ప్రస్తావించినా తనకు గానీ, తన కుటుంబ సభ్యులకు గానీ ఎవరికో ఒకరికి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుండే వారు. ఈ నియోజకవర్గం నుంచి 4వ సారి పల్లె కుటుంబం బరిలోకి దిగడం గమనార్హం. ప్రస్తుతం పల్లె సింధూరా రెడ్డి పివికెకె కళాశాలల మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. భర్త అయిన పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి పివికెకె కళాశాలల చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా ఎంపికైన పల్లె సింధూర గతంలో మామ గెలుపుకోసం నియోజక వర్గంలో పర్యటించి చాలా మందికి సుపరిచితురాలే. 33 సంవత్సరాలు కలిగిన ఆమె అత్యంత చురుకుగా, సమయస్ఫూర్తిగా వ్యవహరించి జనాన్ని ఆకట్టుకునే స్వభావం ప్రస్ఫుటంగా ఉంది. ప్రస్తుం ఆమె గెలుపుకోసం మామ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితోపాటు భర్త వెంకట కృష్ణ కిషోర్‌లు ఆమె తల్లిదండ్రులైన కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, సౌభాగ్య రాణిలు ప్రచారంలో పాల్గొని ఆమె విజయానికి తమవంతు పాత్ర పోషించ నున్నారు. టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూరా రెడ్డిని ఎంపిక చేయడం పట్ల పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకి, ప్రధాన కార్యదర్శి లోకేష్‌కి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, వెంకట కృష్ణకిషోర్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె ఎంపిక పట్ల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో టిడిపి శ్రేణులు బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు కొత్తచెరువు మండలం శేషాపురం సరిహద్దులోని సత్యసాయి ఆర్చ్ వద్ద నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థిగా పల్లె సింధూర ప్రచారం నిర్వహించనుంది. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కదలి రావాలని పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా

టిడిపి రెండవ జాబితాలో అనంతపురం నుంచి

ఇద్దరు మహిళలకు అవకాశం

- పుట్టపర్తి నుంచి పల్లె సింధూర రెడ్డి - కదిరి నుంచి యశోదమ్మ - మరో మూడు స్థానాలు పెండింగ్

పల్లె సింధూర రెడ్డి

యశోదమ్మ

కుమారుడు, కోడలు కోరుకున్నప్పటికీ టిడిపి అధిష్టానం యువతకు, మహిళలకు అవకాశం ఇవ్వాలని పల్లె సింధూరారెడ్డి పేరును ఖరారు చేసినట్టు తెలుస్తోంది. పల్లె సింధూర రెడ్డి మొదటిసారి ఎన్నికల బరిలో దిగుతోంది. పుట్టపర్తి శాసనసభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగనున్న సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మధ్య పోరు జరగనుంది. ఇదిలా ఉండగా కదిరి శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాబోయే

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యశోదమ్మ

గత ఎన్నికల్లో తన మామ పల్లె రఘునాథరెడ్డి తరపున పుట్టపర్తి ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూర రెడ్డి దంపతులు

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో బరిలో దిగి అభ్యర్థులకు సంబంధించి గురువారం ప్రకటించిన రెండు జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఇద్దరు మహిళలకు అవకాశం దక్కింది. అందులో పుట్టపర్తి శాసనసభ స్థానానికి పల్లె సింధూరారెడ్డి, కదిరి శాసనసభ స్థానానికి యశోదమ్మ పేర్లను ప్రకటించింది. పుట్టపర్తి స్థానానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తీవ్రంగా ప్రయత్నించగా యువతకు చోటు ఇవ్వాలనే కారణంతో ఆయన కోడలు పల్లె సింధూరరెడ్డికి అవకాశం ఇచ్చారు. గత ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనుభవం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎన్నో కళాశాలలు ఉన్న శ్రీ బాలాజీ విద్యా సంస్థలకు పల్లె సింధూరరెడ్డి సెక్రెటరీ, ట్రెజరర్‌గా ఉండగా ఆమె భర్త పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లె సింధూరరెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి కేరళ రాష్ట్రానికి డిజిపిగా పని చేసి పదవి విరమణ పొందారు. రాజకీయాలంటే ఎంతో ఆసక్తి ఉన్న మాజీ మంత్ర పల్లె రఘునాథరెడ్డికే టికెట్ ఇవ్వాలని ఆయన ఎన్నికల్లో బరిలో దిగాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఎన్నికల్లో గెలిచి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కావాలని ఎన్నో ఆశలతో పార్టీ కోసం పని చేశారు. కదిరి శాసనసభ స్థానం నుంచి టిడిపి తరపున నాలుగు సార్లు పోటీ చేయగా ఒకసారి గెలుపొందారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని ఆలోచనతో టిడిపి అధిష్టాన వర్గం మాజీఎ మ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోదమ్మకు టికెట్ ఇచ్చింది. గత 15 ఏళ్లుగా ఎన్నికల్లో ఎన్నికల సమయంలో టిడిపి తరపున యశోదమ్మకూడా ప్రచారం చేసిన అనుభవంఉంది. కదిరి ప్రాంతంలో వదినమ్మ, అమ్మ అని సామాన్య ప్రజలు సంబోదిస్తుంటారని తెలియవచ్చింది. కదిరి శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థిగా మగ్బుల్ అహ్మద్ బరిలో దిగుతుండగా టిడిపి అభ్యర్థిగా యశోదమ్మ పోటీ చేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ స్థానాలకు గాను మొదటి విడతలో 9 స్థానాకలు, రెండో విడతలో రెండు స్థానాలకు టిడిపి అభ్యర్థులు ప్రకటించింది. అనంతపురం అర్బన్ ధర్మవరం, గుంతకల్లు శాసనసభ స్థానాలు, అనంపతురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రకటించాల్సి ఉంది.

లలితమ్మకు నివాళులర్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

- కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీయం

వై.లలితమ్మ (ఫైల్‌ఫోటో)

వై.లలితమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

సీయం జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి ఉషశ్రీచరణ్, కలెక్టర్ యం.గౌతమి, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ అన్బురాజన్

స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి, దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమరెడ్డి సతీమణి ఎల్లారెడ్డిగారి లలితమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ వై.లలితమ్మ ఆదోనిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గురువారం మధ్యాన్నం వజ్రకరూరు మండలం కొనకొండ్లలోని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్వగృహానికి చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వై.లలితమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదోని, మంత్రాలయం, గుంతకల్లు ఎమ్మెల్యేలు వై.సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డిలతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మ ఆత్మశాంతికై ప్రార్థించి ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్సీను ప్రత్యేకంగా పరామర్శించారు. అనంతరం అక్కడి నుండి తాడేపల్లికు తిరుగుపయణ మయ్యారు.

కొనకొండ్లలో ముఖ్యమంత్రికి సాదర స్వాగతం

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు ఘన స్వాగతం లభించింది. నంద్యాల జిల్లా బనగానపల్లెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిన అనంతరం ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మధ్యాన్నం 2.20 గంటలకు ఆయన కొనకొండ్లకు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి చేరుకున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదూర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ బి.గౌతమి, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఆయన రోడ్డు మార్గాన కాన్వాయ్ ద్వారా ఎమ్మెల్సీ స్వగృహానికి చేరుకొని అక్కడ వై.లలితమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మధ్యాన్నం 3.20 గంటలకు హెలిప్యాడ్ చేరుకొని ఓర్వకల్లు ఏయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీయంకు అధికారులు ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు. కాగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను చూడటానికి ఉదయం నుండే జనం పెద్ద ఎత్తున కొనకొండ్లకు చేరుకోవడంతో కొనకొండ్ల జనసంద్రమైంది. పోలీసులు అడుగడుగునా తనిఖీలు నిర్వహించి వాహనాలను గ్రామం బయటే నిలిపివేశారు. రోడ్డు మార్గాన కాన్వాయ్ ద్వారా సీయం ప్రజలకు అభివాదం చేశారు.

ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

- జగన్ అరాచకాలకు అడ్డుకట్ట
- అట్టహాసంగా గోనుగుంట్ల ఎన్నికల ప్రచారం

దాడితోట వీధుల్లో గోనుగుంట్ల ప్రచారం, మహిళలకు అభివాదం చేస్తున్న గోనుగుంట్ల

ధర్మవరం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త

బిజెపి, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఎన్‌డిఎ అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొ న్నారు. గురువారం ఆయన తాడిమర్రి మండలంలోని కాటికోటేశ్వర క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. తొలిరోజు చిల్లవారిపల్లి, దాడితోట, నాయనపల్లి, తురకవారిపల్లి, చిల్లకొండాపల్లి గ్రామాల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల మాట్లాడుతూ గతంలో 2014-2019ల మధ్య టిడిపి, బిజెపిల ఉమ్మడి ప్రభుత్వంలో రాష్ట్రం పలు విధాలా అభివృద్ధి సాధించిందని గుర్తుచేశారు. విభజనకు గురై అప్పుల్లో ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాజధాని లేని రాష్ట్రానికి దిశ,దశ చూపేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం ఆవస్యకమన్నారు. ముందుచూపు కలిగిన చంద్రబాబునాయుడు జనసేన, బిజెపిలతో కలసి పనిచేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. సమర్థులైన నరేంద్రమోడీ, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే తిరిగి నరేంద్రమోడీ ప్రధానికావాలని ఆయన సూచించారు. ప్రపంచ దేశాధినేతల ప్రశంసలు అందుకుంటున్న నరేంద్రమోడీ పరిపూర్ణ ప్రధాన మంత్రి అంటూ ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలోని అరాచకపాలనకు అడ్డుకట్ట వేసేందుకు చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అగత్యం ఉందన్నారు.

నీరాజనం పట్టిన జనం

తాడిమర్రి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన గోనుగుంట్ల సూర్యనారాణకు జనం నీరాజనం పట్టారు. బాణసంచా కాల్చడంతో పాటు పూలమాలలు, గజమాలలతో గ్రామాల్లోకి స్వాగతించారు. మరి కొన్ని గ్రామాల్లో గోనుగుంట్ల పై పూలవాన కురిపించారు.మహిళలు హారతులతో స్వాగతం పలికారు. జై సూరన్న అంటూ జేకొట్టారు. మండుతున్న సూర్యతాపాన్ని కూడా లెక్కచేయకుండా కిక్కిరిసిన జనం వెంటరాగా ఆయన గ్రామ ప్రజలను పలుకరిస్తూ ముకుళిత హస్తాలతో అభివాదం చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఈ సారి తప్పకుండా అధికారంలోకి వస్తానని తక్షణం సమస్యలను పరిష్కరిస్తానని వారికి బరోసా ఇచ్చారు. అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో తన పాలనను చూశారని, ఈ సారి కూడా ప్రశాంత ధర్మవరంకే తొలిప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో తాండవిస్తున్న పలు ప్రధాన సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి అధిక శ్రద్ధ చూపుతారని బరోసా ఇచ్చారు. పొలాల్లో వ్యవసాయ పనులుచేస్తున్న రైతులు, రైతు కూలీలను పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దాదాపు వందకు పూగా వాహనాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

- మడకశిరను అభివృద్ధి చేసి చూపిస్తాం..
- సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

మడకశిర టౌన్, మార్చి 14 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ బాలాజీ నగర్ నుంచి ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. గురువారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో 1989 నుంచి 35 సంవత్సరాలుగా గెలిచిన ఐదు సంవత్సరాలలో ఏమి అభివృద్ధి పనులు చేయాలనే విధి విధానాలు ముందే స్పష్టమైన క్లారిటీతో ముందుకు వెళ్తామన్నారు. మడకశిరలో రిజర్వు కావడం వల్ల నాకు అవకాశం లేదు. నాకు జన్మనిచ్చినటువంటి ఊరు మడకశిర ఇక్కడ ప్రధానమైనటువటి అంశాలు సాధించాలి. వచ్చే ఐదు సంవత్సరాలలో 50సంవత్సరాలకు కావాల్సిన ఆస్థిపాస్తులను సంపాదించాలనేది ప్రధాన లక్ష్యం అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బళ్లారి టు బెంగుళూరు రైల్వే లైన్ ప్రారంభిచాం ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. మడకశిరలో ఎమ్మెల్యేగా సుధాకర్‌ను గెలిపిస్తే ఆరు మాసాల్లో రైల్వే లైన్ పూర్తి చేస్తామన్నారు. శ్రీరామిరెడ్డి తాగునీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇ ప్పటికీ చేర్చాలనిఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. నిర్వీర్యం అయిపోయింది. రెండు సంవత్సరాల్లో మరమ్మత్తులు చేసి నియోజకవర్గంలోని ఇంటింటికి నీటిని అందించే బాధ్యత తీసుకుంటమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా కృష్ణ జలాలను మడకశిర నియోజకవర్గానికి తీసుకోవాలని ఉద్దేశ్యంతో కాలవల తవ్వించామన్నారు. టిడిపి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాలు వచ్చిన 10 చెరువులకు కూడా నీళ్లు అందించలేదన్నారు. వచ్చే ఐదేళ్లలో 320 చెరువులకు నీళ్లు నింపి చూపిస్తామన్నారు. గతంలో

మిగతా 3లో...

వైభవంగా ప్రారంభమైన చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు

-కంకణధారణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
-గంగపూజ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ

ఎదురుబసవన్న గుడివద్ద గంజపూజ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్ దీపకాంతుల మధ్య గవిమఠ సంస్థానం

ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు శోభకృత్‌నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి గురువారం రాత్రి వీరశైవ ఆగమ శాస్త్ర సంప్రాదాయం ప్రకారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గవిమఠంలోని కంకణ మంటమాన్ని సుందర ంగా ముస్తాబుచేసిన అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ వెంటరాగా ఎదురుబసవన్న గుడివద్దగల సిస్టర్న్ నీటి ట్యాంకు వద్దకు చేరుకొని అక్కడ అర్చకులు విరుపాక్షి, కిరణ్ తదితరులు పూజలు నిర్వహించిన అనంతరం మట్టి కుండల్లో గంగాజలాన్ని నింపారు. అనంతరం ఊరేగింపుగా మఠానికి చేరుకొని అశ్వర్థం చెట్టువద్ద పూజలు నిర్వహించి కంకణ మంటపంలో గంగాజలంతోపాటు అర్చకుల మంత్రోచ్చరణల మధ్య కొత్త మట్టి కుండల్లో నవధాన్యాల విత్తనాలను వేసి కంకణాలు కట్టుకున్నారు. అంతకు మునుపు చంద్రమౌళీశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, సిబ్బంది నారాయణస్వామి, మధు, వెంకటేష్, రఘు, కరిబసి, వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు బి.పి.వీరప్ప, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు ఆయుధంతో అధికారమిస్తే ప్రజా సంక్షేమం-అభివృద్ధి కోసమే పనిచేస్తాం

- పదేళ్ల క్రితమే 114 చెరువుల కాంట్రాక్టు తీసుకున్నా పనిచేయని వారు పోటీ పడుతున్నారు.
- వైఎస్ఆర్ చేయూత పంపిణీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సమన్వయ కర్త,ఎంపి.తలారి రంగయ్య

వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి తలారి రంగయ్య



రూ.5.50 కోట్ల వైఎస్ఆర్ చేయూత చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో ఓటు అనే అయుధంతో మరోసారి అధికారమిస్తే నిజాయితీగా అధికారాన్నంతా ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తామని,జగనన్న పాలన అంతా పాల వలే అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందని కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. గురువారం స్తానిక మార్కెట్ కమిటీ అవరణలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కుటుంభంలోనే కాకుండా పాలనా రంగాల్లో మహిళలకు పెద్దపీట వేసి మహిళా శక్తికి గుర్తింపునిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల జీవితాలలో వెలుగులు నింపాలని, అమ్మఒడితో పాటే అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, నేడు నాలుగవ విడత వైఎస్ఆర్ చేయూత పథకంలో కళ్యాణదుర్గం రూరల్,మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు రూ.5.50 కోట్ల నిధులను నేరుగా మహిళల ఖాతాల్లోకి జమచేసారన్నారు.జగనన్న అనేక సంక్షేమ పథకాలను బటన్ నొక్కి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమచేసారని, ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో కేవలం రెండు బటన్లు నొక్కి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు ఓటు వేయాలని అభ్యర్థించారు.గతంలో డిఆర్డిఏ పిడిగా బాగా పనిచేసినందుకు ఎంపి సీటు ఇచ్చారని, ఎంపిగా చక్కటి పాలన అందించినందుకు నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమచ్చారని, వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యతను అప్పగించారన్నారు. కళ్యాణదుర్గంకు వచ్చిన 54 రోజుల్లోనే రూ.350 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసామని, అలాగే కదిరిదేవరపల్లి వరకూ అగిపోయిన రైల్వేలైను బెంగళూరు వరకూ పూర్తి చేసేందుకు రూ.250 కోట్లు నిధులు సాధించామన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో ఇటీవల కాలంలో 59 బోర్లు వేసి వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నారన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేదని ప్రజలు కోరిన వెంటనే నిదులు మంజూరు చేసి రహదారుల నిర్మాణాలు చేపట్టామన్నారు.ఎమ్మెల్యేగా గెలిపిస్తే గత ప్రభుత్వపాలనలో సంవత్సరాలుగా నిర్మాణాలకు నోచుకోని బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు పనులను పూర్తి చేసి, 114 చెరువులకు నీరు అందించేందుకు బాధ్యత తీసుకుంటానన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం కేవలం పథకాన్ని మాత్రమే ప్రకటిస్తే జగనన్న కాలువల నిర్మాణాల కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించారని, రానున్న రోజుల్లో జగనన్న ఆశీస్సులతోనే కాలువలు తవ్వితీరుతామని ప్రకటించారు.10 సంవత్సరాలుగా బిటిపి కాంట్రాక్టు తీసుకున్న పేరుమోసిన కాంట్రాక్టరు ఇప్పటివరకూ పనులేవీ చేయలేదని, నేడు కళ్యాణదుర్గం అభ్యర్థిగా పోటీ చేస్తూ గెలిపిస్తే కాలువల నిర్మాణాలు పూర్తి చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారని చురకలంటించారు. అలాగే అన్ని గ్రామాలకు రహదారులను నిర్మిస్తామన్నారు.యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు తీసుకువస్తామన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాధన్నా దుర్వినయోగం చేయలేదని, సంపదనంతా ప్రజలకే వ్యయం చేసామన్నారు. కాని తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజా ధనాన్ని నీరు-చెట్టని కార్యకర్తలకు దోచిపెట్టారని,జన్మభూమి కమిటీతో పేదలను దోచుకున్నారని మండిపడ్డారు.అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి అధికారమిస్తే రాష్ట్ర సంపాదనను ప్రజాభ్యుదయం కోసమే వ్యయం చేస్తామని తెలిపారు.స్వచ్ఛమైన మంచి పాలన కావాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోపారం శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు తిరుమల వెంకటేశులు, ఎంపిపి మారుతమ్మ, సంఘాల ప్రతినిధి హేమ, సన్నక్క, మున్సిపల్ వైఎస్ చైర్మన్ జయం ఫణీంద్ర, కురుబ సంఘం నాయకులు దొణస్వామిలు ప్రసంగించారు. అనంతరం సిఎం సహాయనిధి నుండి మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు. అనంతరం వైఎస్ఆర్ చేయూత మెగా చెక్కును విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో స్త్రీశక్తి,వెలుగు అధికారులు, అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీమహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం

హిందూపురం, మార్చి 14 ప్రభాతవార్త

పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన శ్రీకొల్లాపురి మహాలక్ష్మి ఆలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. హోమాలు, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

నేడు పద్మశ్రీ మాకం శ్రీధర్ రాక

హిందూపురం, మార్చి 14 ప్రభాతవార్త

మాకం శ్రీధర్

పద్మశ్రీ అవార్డు గ్రహీత మాకం శ్రీధర్ శుక్రవారం హిందూపురం రానున్నారు. స్థానిక ఎస్డిజిఎస్ కళాశాల పూర్వ విద్యార్థి, హిందూపురానికి చెందిన శ్రీధర్ బెంగుళూరులో స్థిరపడి ప్రొఫెసర్‌గా సేలందిస్తున్నారు. తమ కళాశాలలో చదువుకున్న ఒకనాటి విద్యార్థిని సన్మానించేందుకు స్థానిక యాజమాన్యం, పూర్వ విద్యార్థులు నిర్ణయించి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన వస్తున్నారు.

రైల్వేరోడ్డుకు కల్లూరు సుబ్బారావు పేరు పెట్టండి

హిందూపురం, మార్చి 14 ప్రభాతవార్త



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని రైల్వేరోడ్డుకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు పేరు పెట్టాలని మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డిని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంహెచ్ ఇనాయతుల్లా వినతిపత్రం అందచేశారు. గురువారం స్థానిక కమీషనర్ చాంబర్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రోడ్డు నామకరణంతో పాటు సద్భావన సర్కిల్‌లో విగ్రహం కూడా నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు నాయకుల పరామర్శ

హిందూపురం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త

లోకేష్‌ను పరామర్శిస్తున్న వేణురెడ్డి, రాజారెడ్డి

వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు వాల్మీకి లోకేష్ బుధవారం సాయంత్రం జరిగిన దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న హిందూపురం వైసిపి నాయకులు వేణురెడ్డి, వైసిపి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు రాజారెడ్డిలు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా లోకేష్‌కు అధైర్యపడవద్దని అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రం ప్రారంభం

హిందూపురం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త

నీటి ప్లాంట్ వద్ద దీపిక, నాయకులు

హిందూపురం మున్సిపాలిటీ 1వవార్డు ఇందిరమ్మ కాలనీలో గురువారం ఆ వార్డు కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ స్థానిక వార్డు ప్రజలు తాగునీటి కోసం ఏళ్ల నుండి మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకునేవారని వార్డు ప్రజల తాగునీటి సమస్యను తీర్చాలని ఇక్కడ శుద్ధ జల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్ జయప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరేష్ కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు పంపిణీ

చిలమత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



బీమా చెక్కును అందచేస్తున్న నాగబాబు

మండలంలోని తుమ్మలకుంట గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు హరిజన అమరేష్ గత 7 నెలల క్రితం ప్రమాదవశాత్తు బైకు ఆక్సిడెంట్‌లో మృతి చెందారు. దీంతో మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో అమరేష్ కుటుంబానికి 5 లక్షల బీమా చెక్కును జనసేన పార్టీ పిఎసి సభ్యులు కొణిదెల నాగబాబు బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా మృతుని భార్య వెంకటరత్నమ్మ మాట్లాడుతూ తమ బిడ్డల భవిష్యత్తుకు తోడ్పాటునందించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు ఎప్పుడు రుణపడి వుంటామని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, చిలమత్తూరు మండల అధ్యక్షులు చిన్నప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు పంపిణీ

లేపాక్షి, మార్చి 14 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని చోళసముద్రం, సిరివరం, కంచిసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎగ్జామ్ ప్యాడ్లను గ్లోబల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ నాగేంద్ర సహకారంతో మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినీ, విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని, భవిష్యత్తులో దేశాభివృద్ధికి పాటుపడాలని నేటి విద్యార్థులే రేపటి పౌరలై ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబుప్రసాద్, గోవిందరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గోపాల్, రవిశంకర్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందచేస్తున్న దృశ్యం

ప్రచారం నిర్వహిస్తున్న కాలవ శ్రీనివాసులు..

కణేకల్లు, మార్చి 14 ప్రభాతవార్త:

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండల కేంద్రంలో కరెంటు ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు, దిగువ గేరీ వరకు తెలుగుదేశం పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిత్యవసర సరుకులు ఆకాశాన్నంటుతూ పేద, మద్యతరగతి ప్రజలు నానా తంటాలు పడుతున్నారన్నారు. కరెంటు బిల్లులు కొట్టాలకు కూడా వేయి రూపాయలు వరకు వస్తుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి మీరంతా సహకరించి ఓట్లు వేయాలని పతి ఇల్లు తిరుగుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కళేకుర్తి లాలెప్ప, నాయకులు వేలూరి మరియప్ప, ఆనందరాజులు, మిల్ చంద్రశేఖర్‌గుప్తా, శరబన్నగౌడ, కవిట్టు మాబూ, సుదర్శన్, రైతు డిపో చాంద్‌బాషా, వెంకటేశులు చౌదరి, అనిల్‌చౌదరి, బిటి రమేష్, కురుబ నాగరాజు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వార్డులో అమిలినేని సతీమణి రమాదేవి విస్తృత ప్రచారం

- భర్త కోసం సతీమణి ప్రచారం

కళ్యాణదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి

అమిలినేని సురేంద్రబాబు సతీమణి రమాదేవి విస్తృత ప్రచారం

టిడిపి కళ్యాణదుర్గం అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సతీమణి రమాదేవి, కోడలు నిషితతో కలసి మున్సిపాలిటీ పరిధిలోని తెలుగు మహిళలు, టిడిపి కార్యకర్తలతో కలసి గురువారం పలు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి మహిళలను కలుసుకుని రానున్న ఎన్నికల్లో తన భర్త అమిలినేని సురేంద్రబాబును గెలిపించుకుని కళ్యాణదుర్గం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా మహిళలు సాదరంగా అహ్వానించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి మహిళ జీవితాలలో వెలుగులు నింపుతాయని రమాదేవి మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ శర్మస్‌వలి, డిష్ మురళి, మీడియా కో-అర్డినేటర్ శ్రీనివాసులు,తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20వేలు ఆర్థిక సాయం చేసిన ఎంపి తలారి రంగయ్య

శెట్టూరు, మార్చి 14 ప్రభాతవార్త

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

అనంతపురం ఎంపి డాక్టర్ తలారి రంగయ్య శెట్టూర్ మండలం తిప్పనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గొల్ల గౌడప్ప, ఈరన్న సన్/ఆఫ్ గొల్ల దొడ్డయ్య, శాంతమ్మ వైఫ్/ఆఫ్ మంజునాథ కుటుంబాలకు 20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పార్టీ పరిశీలకులు శివారెడ్డి, శెట్టూరు జడ్పిటిసి మంజునాథ్, ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ముత్యాలు, కన్వీనర్ శివన్న యాదవ్, సచివాలయం కన్వీనర్ పి.తిమ్మరాజు, ఎంపిటిసిలు బిటి ప్రకాష్, మల్లేష్, సర్పంచులు గంపన్న, పిటి పాలయ్య, వెంకటేష్, మల్లికార్జున, సిద్దలింగప్ప, రంగనాథ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్క విధ్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించాలి -ఎంఈఓ ఓబుళపతి

బ్రహ్మసముద్రం మార్చి 14 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 106 మంది విధ్యార్థినీ, విధ్యార్థులు గురువారం ఈ నెల 18 తేదీనుండి పరిక్షలు వుండటంలో ప్రదానోపాధ్యాయుడు చంద్రమౌళి అద్వర్యంలో ఏర్పాటుచేసి సరస్వతీ పూజకు ముఖ్య అతిదిగా హాజరైన ఎంఈఓ 1 ఓబుళపతి,ఎంఈఓ 2 క్రిష్ణానాయక్ మాట్లాడుతూ విధ్యార్థులకు ఉన్నతశిఖరాలకు చేరుకోవడానికి పదవతరగతి పునాది వంటిది అని అన్నారు ప్రతి విద్యార్థి ఎదుటివారిపై ఆదారపడకుండా సొంతంగా పరిక్షలురాసి ప్రతిఒక్క విధ్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించాలి ఎంఈఓ ఓబుళపతి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్‌పీలు పాల్గొన్నారు.

గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడండి

బ్రహ్మసముద్రం మార్చి 14 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓపిఆర్‌డి

మండల కేంద్రంలో ఎంపిడీఓ కార్యాలయంలో గురువారం ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు పంఛాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజలవద్దనుండి హౌస్,వాటర్‌ట్యాక్స్ వసూలు చేసి పంఛాయితీ అకౌంట్‌లలో జమా చేయాలని సూచించారు.

విరాళం వితరణ....

రాయదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త:

విరాళం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమ సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న విరుపాక్షేశ్వర స్వామి దేవాలయంకు రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న విరాళం వితరణ చేశారు. గురువారం విరుపాక్షేశ్వర స్వామి దేవాలయం ఆయల నిర్మాణ కమిటి సభ్యులు ఆయన వద్దకు వెళ్లి దేవాలయ నిర్మాణం పనులు విషయమై వివరించారు. అందుకు సంబంధించిన ఆయన ఆలయ కమిటి సభ్యులకు రూ.2,100లు విరాళం వితరణ చేశారు. విరాళదాతకు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు ఆ కమిటి తరుపున కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలియజేశారు.

లేపాక్షిలో పోలీసుల కవాతు

లేపాక్షి, మార్చి 14 ప్రభాతవార్త

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మండల కేంద్రమైన లేపాక్షిలో హిందూపురం రూరల్ సిఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రజలను భరోసా కల్పించేందుకు ఈ కవాతును నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల్లో భద్రత కల్పించేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపి, చిలమత్తూరు ఎస్ఐ గంగాధర్, కేంద్ర పోలీసు దళాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యతో ఎండుతున్న వరి పంటలు.. సీపీఐ, రైతు సంఘం

బొమ్మనహాళ్, మార్చి 14 ప్రభాతవార్త:

రైతులతో మాట్లాడుతున్న సిపిఐ, రైతు సంఘం నాయకులు...

విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పోవడంతో బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా వరి పంటలు ఎండిపోతున్నాయని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున, రైతు సంఘం నాయకుడు తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ సమీపాన ఉన్న ఎండిన పంటలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9గంటలు రావాల్సిన విద్యుత్‌ను 7గంటలకు కుదించడంతో రైతులు తీవ్ర ఆందోళనగకు గురవుతున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న మండలాల వ్యాప్తంగా గతంలో ఎండ తీవ్రతను చూసి గత ప్రభుత్వం దాదాపు 24గంటల వరకు రఎండు నెలలు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిందని, కానీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 9గంటల ఉన్న విద్యుత్‌ను కూడా 7గంటలకు కుదించి వరి పంటలను ఎండిపోవడానికి నాంది ఫలికిందన్నారు. ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని వారు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 1000ఎకరాల వరకు వరి సాగు చేయడం జరిగిందన్నారు. ఎండిపోయిన పంటలు చివరికి గొర్రెలు, పశువులు మేపుకోవడానికి ఈ మండల వ్యాప్తంగా రైతులు వదిలేసుకోవడం జరిగిందన్నారు. మరి కొంత మంది రైతులు వదిలేసుకోవడం జరిగిందని ట్రాక్టర్లతో దున్ని వేయడం కూడా జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రైతులకు 9గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 7గంటలకు పరిమితం చేసి రైతులను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతు ప్రభుత్వం రైతుల కోసమే ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అన్ని విధాలుగా మా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అబద్దాలు మాట చెపుతూ రైతులను తీవ్రంగా నట్టే ముంచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుకా అధ్యక్షులు నరసింహులు, బొమ్మనహాళ్ మండల రైతులు ఉద్దేహాళ్ గ్రామ రైతులు మోహన్, వన్నూరుస్వామి, జగదీష్, బోయ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడి ముందే దొంగతనాలు ప్రారంభమయ్యాయి....

దొంగను పట్టుకున్న స్థానికులు...

రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ కరువైంది....

కణేకల్లు, మార్చి 14 ప్రభాతవార్త:

పట్టుబడిన దొండ, దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకున్న దృశ్యం

కణేకల్లు మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ముందుగల టెంకాయల షాపులు మరియు కిరాణా షాపుల ముందు ఉన్న టెంకాయలు బస్తాలు, ఉప్పు బస్తాలను దొంగలిస్తూ పట్టుబడ్డ రాయదుర్గం తాలుకా గుమ్మఘట్ట మండలంలోని రంగచేడు గ్రామానికిచెందిన హంపన్న అనేవ్యక్తి టెంకాయలు ఎత్తుకవెళ్లి విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. స్థానికులుపట్టుకుని నిలదీయగా దొంగలించిన టెంకాయలు, ఉప్పుబస్తాలను వివిధచోట్లపెట్టి బొమ్మనహాళ్‌మండలంలోని హొన్నూరుకు తరలించేవాడని దొంగ హంపన్న తెలిపాడు. హొన్నూరులో తమ బంధువులు చాలా మంది ఉన్నారన్నారు. మెయిన్ బజార్లో గుడి ముందర దాదాపు నెలరోజులుగా ఈ తంతు జరుగుతున్న రాత్రిపూట్ల గస్తీ తిరగాల్సిన పోలీసులు ఏమి చేస్తున్నారని రాత్రి సమయాల్లో పోలీసులు తిరగకపోవడం వల్లనే మెయిన్ బజార్లో ఇలా ఎత్తుకు వెళ్లడం జరుగుతుందని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. ఒకచోట దొంగలించిన టెంకాయలు, ఉప్పు బస్తాలను వేరేచోట అమ్ముతూ సొమ్ము చేసుకునేవాడన్నారు. టెంకాయలకి, ఉప్పుకుమాత్రమే రాయదుర్గంనుండి వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నాడని అనుకోకూడదని గత పదిరోజులుగా ఈపరిసర ప్రాంతాల్లోనే తిరుగుతున్నట్లు మహిళలు తెలిపారు. పోలీసులు తమదైన శైలిలో విచారిసేనత విషయం మొత్తం బయటికి వస్తుందని పోలీసులకు సమాచారం అందించారు. దొంగ దొంగలించిన టెంకాయ మూటలను హోన్నూరు దగ్గర ఉన్నాయని దొంగ చెప్పడంతో షాపు వాళ్లు వెళ్లి తీసుకువచ్చారు. దొంగలించిన ఉప్పు టెంకాయల మూటలను గుడి ముందర పెట్టారు. దొంగతనానికి ఒక్కడే వచ్చాడా ఇంకా ఎవరైనా ఉన్నారా ఇదివరకు ఎన్ని దొంగతనాలు చేశాడు, వీరికి కణేకల్లులో ఎవరైనా సహాయం చేస్తున్నారా అనే దానిపైన పోలీసులు విచారణ జరిపి దొంగతనాలు అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే మంచి విజయాలు సాధించవచ్చు

లేపాక్షి, మార్చి 14 ప్రభాతవార్త

నమూనాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే మంచి విజయాలు సాధించవచ్చని ఎంఇఒ నాగరాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పులమతి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజు, ఎంఇఒ -2 కుళ్లాయప్ప, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే మంచి విజయాలు సాధించవచ్చన్నారు. విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సైన్స్

ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 14 ప్రభాతవార్త

జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం, ప్రజాశ్రేయస్సు ప్రజల పక్షాన బలంగా నిలబడడానికి ఏర్పడిన పార్టీనే జనసేన పార్టీ అన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో అనేక ప్రజా పోరాటాలు, సేవా కార్యక్రమాలు ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల మన్ననలు పొందుతున్న పార్టీ జనసేన అన్నారు. పవన్‌కళ్యాణ్ ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా పార్టీని స్థాపించి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నందుకు చాలా సంతోషంగా వుందన్నారు. రాబోయే కాలంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటులో జనసేన పార్టీ ప్రధాన భూమిక వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి విద్యా ర్థుల చేత కేట్ కట్ చేయించి సంబ రాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాయగూరల లక్ష్మీ పతి, జయరాంరెడ్డి, మురళీకృష్ణ, వల్లంశెట్టి రమణ, జి ల్లా కార్యదర్శి సంజీవ రాయు డు, వెన్నెల కృష్ణ, జనసేన అనంతపురం నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, వీరమహిళలు అనసూయమ్మ, పేరూరు మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

వైఎస్ఆర్‌సిపి టిఏకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం పట్ల హర్షం

అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

ఏపి వైఎస్ఆర్ టిచర్స్ అసోషియేషన్ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రికి, రాజ్య సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు టి.కల్పలత, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి, అసోషియేషన్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, అధ్యక్షులు పి.అశోక్‌రెడ్డికి, ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్‌కి, సహకరించిన అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలకు ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ అసోషియేషన్ అనంతపురం జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము. వైఎస్ఆర్‌టిఎ ఉపాధ్యాయులకు, ప్రభు త్వానికి వారధిగా ఉంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమ స్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని అనం తపురం జిల్లా అధ్యక్షులు, ఎస్.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు జి.వి.రమ ణప్ప, ఎ.గోపాల్, గోవిందరెడ్డి, గంగాధర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చెన్నారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణానాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్.నాగిరెడ్డి

ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వైఎస్ఆర్ టిఏ

అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి టీచర్ అసోషియేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు ఇస్తూ జీవో ఎం ఎస్ నెంబర్ 32ను ఈ నెల 14న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, వైఎస్ఆర్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌కుమార్‌రెడ్డి, ప్ర ధాన కార్యదర్శి గెడ్డం సుధీర్, అన్న మయ్య జిల్లా అధ్యక్షులు పి.రెడ్డప్ప రెడ్డి, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల మూడి రామ్మోహన్ రావులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి టీచర్ అసోషియేషన్‌కి ప్రభుత్వ గుర్తింపు ఇచ్చి న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, రాజ్య సభ సభ్యులు విజయ సా యిరె డ్డికి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎంవి.రామ చంద్రారెడ్డి, పి.చంద్రశే ఖర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధిలో అంకితభావంతో పని చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకుంటున్న నాయకులు

ఓటు హక్కుపై ప్రతి ఒక్కకు అవగాహన కలిగి ఉండాలి రాప్తాడు నియోజకవర్గ ఈఆర్‌ఓ వసంత్‌బాబు,తహశీల్దార్ సుబ్రమణ్యం నాయుడు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఈఆర్‌ఓ వసంత్‌బాబు

అనంతపురం రూరల్, మార్చి14ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పౌరుడు,పౌరురాలు, 18 సంవత్సరాలు దాటీన విద్యా ర్థులు ఓటు హక్కు నమోదు చేసుకుని వాటీపైన అవగాహన కలిగి ఉండాలని నియోజక వర్గ ఈఆర్‌ఓ వసంత్‌బాబు, తహశీ ల్దార్ సుబ్రమణ్యం నాయుడు తెలిపారు.గురువారం అనంత రూరల్ మండ లం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజ్‌లోస్వీప్ ప్రోగ్రాం నిర్వహించి విద్యా ర్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేసి ఓటరు గా ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని వాటీపైన అవగాహన కలిగి ఉండి వచ్చే ఎన్నికల్లో ఓటు కలిగిన వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిటీ దివాకర్‌రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారాలు - సిడిపిఓ ఉమా శంకరమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, మార్చి 14 ప్రభాతవార్త

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ తల్లుతో సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారాలు, పోషకాహారంలో పోష క విలువలు తగ్గకుండా ఎలా వండాలో వివరించారు. పిల్లల బరువులు, ఎత్తులు చూసి తకు వ బరువు ఉన్నపిల్లల తల్లిదండ్రులకు తగిన సూచనలు చేశారు. పశుభ్రత, హ్యాండ్‌వాష్ గురించి తెలిపారు. అనంతరం పోషకాహ్యారం వాటి విలువల గురించి చక్కగా మాట్లాడిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్ర మం లో సూపర్‌వైజర్‌ధనలక్ష్మి, ఉమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, ప్రమీళ, రామాంజినమ్మ, నాగరత్న, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలగళ్లలో కమనీయంగా లక్ష్మినరసింహుని కళ్యాణం - నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు

కూడేరు, మార్చి 14 ప్రభాతవార్త

మండల పరపిధిలోని కలగళ్ల గ్రామంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఈ రోజు లక్ష్మినరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా గ్రామ ప్రజల నడుమ ఆనందం గా జరిగింది. ఇందులో భాగంగా గత నాలుగు రోజుల నుంచి హోమం అభిషేకం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఈ రోజు లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాద ములు స్వీకరించి పునీతులయ్యారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు అన్న దాన సౌకర్యం కూడా కల్పించారు.

లక్ష్మినరసింహస్వామి మూల విరాట్

కాంగ్రెస్ జిల్లా ఎస్సీ అధ్యక్షులుగా మీనుగ మురళీ నియామకం

కూడేరు, మార్చి 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, కూడేరు మండ లం పి.నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీనుగ మురళీ నియమించారు. ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు. శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబిసి ఉపాధ్యక్షులు కొరివినోయ్‌కుమార్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఆంధ్ర రత్న భవనంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మీనుగ మురళీ మాట్లాడుతూ.. జిల్లాలోని, ఎస్సీలను సమై క్యపరిచి,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశ్యారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ముగ్గురు చూపుతున్నారు.రాబోవు ఎలక్షన్లలో దళితుల సత్తా చాటుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న పి.నాగిరెడ్డిపల్లి చెందిన మీనుగ మురళీ

బండారు శ్రావణిశ్రీకి శుభాకాంక్షలు తెలిపిన దాసరి వెంకటరమణ

శింగనమల,

శింగనమల నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన బండారు శ్రావణిశ్రీకి మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామం టిడిపి యూత్ నాయకులు దాసరి వెంకటరమణ పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, దండు శ్రీనివాసులుకు ఆయన పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపి రానున్న సాధారణ ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంగా పని చేసి బండారు శ్రావణిశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బండారు శ్రావణిశ్రీకి పూల బొకేను అందిస్తున్న దాసరి వెంకటరమణ

వైసీపీ నూతన మండల కన్వీనర్‌గా చిక్కాల బాలకృష్ణ

శింగనమల, మార్చి 14 ప్రభాతవార్త

మండల వైఎస్ఆర్ సిపి నూతన కన్వీనర్‌గా మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన కురుబ చిక్కాల బాలకృష్ణను నియమించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ.. మండల వ్యాప్తగా ఉన్న వైఎకాపా నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. తనను మండల కన్వీనర్‌గా ఎపిక చేయడానికి సహకరించడానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డికి, మండలంలోని వైకాపా నాయకులకు, పార్టీలోని కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చిత్రాల బాలకృష్ణ

గ్రంధాలయ అధికారి రమ తనిఖీ

పామిడి, మార్చి 14 ప్రభాతవార్త

జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ గురువారం గ్రంధాలయాన్ని తనిఖీ చేశారు. గ్రంధాలయం రికార్డు లను పరిశీలించిన ఆమె సభ్యత్వాన్ని పెంచుకోవాలని గ్రంధాలయ అది. కారి ణి వెంకటలక్ష్మికి సూచించారు. పాఠ కులకు మె రగైన సేవలను అందిస్తూ గ్రంధాలయ అభివృ ద్ధికి పాటుపడాలన్నారు. పాఠకులకు అవసం మైన పుస్త కాలను అందుబాటు లో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంధాల యశాఖ సమకూర్చిన గ్రూప్- 2,3, డిఎస్సీకి సంబందించిన పుస్తకాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేశారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ

నీటి సమస్యను తీర్చిన 1వ వార్డు మెంబర్

నీటి బోరుని ప్రారంభించిన దృశ్యం

కూడేరు, మార్చి 14ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామ పంచాయితీ 1వ వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావులకేశవ్ ఆదేశాల మేరకు 1వ వార్డు మెంబర్ మద్దినేని శ్రీనివాసులు నాయకుడు తమసొంత ఖర్చులతో బోరు మోటారు వేయడం జరిగింది. 1వ వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో వార్డు ప్రజల కోసం నీటి సమస్యను తీర్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసలే ఎండా కాలం ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులను చూసి నన్ను వార్డు మెంబర్‌గా ఎన్నుకోవడంతో ప్రజల కోసం మంచి పనిని చేయాలని ఉద్దేశ్యంతో ముందుకొచ్చానన్నారు. అనంతరం ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తికి విశ్వేశ్వర్‌రెడ్డి నివాళి - యల్లారెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే, ఎంపిపి నారాయణరెడ్డి



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపిపి నారాయణరెడ్డి

కూడేరు, మార్చి 14ప్రభాతవార్త

శాసనమండలి ప్రివిలేజ్ క మిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి లలితమ్మ భౌతిక కాయానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, కూడేరు మండలం ఎంపిపి నారాయణరెడ్డి నివాళులు అర్పించారు. కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి లలితమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి పుష్పంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు బలనాగిరెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నార్పలలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై పోలీసులు తక్షణ చర్యలు - ఫోక్సో కేసు నమోదు.. నింధితుడి అరెస్టు

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి

నార్పలలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై పోలీసులు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదు అందిన వె ంటనే ఈ ఘటనపై ఫోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడైన నార్పల సుధాకర్‌ను అరెస్టు చేశామని డిఎస్పీ చెప్పారు.

.సైనిక సంక్షేమ అధికారిని సత్కరించిన మాజీ సైనికులు

సైనిక సంక్షేమ అధికారిని సత్కరిస్తున్న మాజీ సైనికులు

అనంతపురం సిటీ, మార్చి 14 ప్రభాతవార్త

జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా తిమ్మప్ప గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివా సులు మత్స్యశాఖకు వెళ్లడంతో ఆయన స్థానంలో నియమితులైన తిమ్మప్పనగరంలోని సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ సైనిక సంఘం అధ్యక్షులు షేకన్న, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ ఆధ్వర్యంలో, మాజీ సైనికులు కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. దేశానికి సైనికులు చేసిన సేవలు మరువలేనివన్నారు. సైనికుల సంక్షేమానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

.వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి లలితా కళ్యాణి

.శింగనమల, మార్చి 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాలలో పలువురికి చోటు కల్పించారు. అందులో భాగంగా మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామానికి చెందిన బండి లలితా కళ్యాణికి వైఎస్ఆర్ సిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాచ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఎ ం.వీరాంజినేయులు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మ శ్రీరామ్‌రెడ్డికి, నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బండి లలితా కళ్యాణి

కొళగల్ గ్రామానికి తాగునీటి చెరువును నిర్మించండి

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా సమితి నాయకులు

బళ్లారి, మార్చి14, ప్రభాతవార్త; తాలూకాలోని కొళగల్ గ్రామంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చెరువు నిర్మించాలని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు శుద్ధమైన తాగునీటి వ్యవస్థ శౌచాలయాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా సమితి డిమాండ్ చేసింది. స్థానిక పత్రికాభవన్‌లో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన సమితి జిల్లాధ్యక్షుడు యు.ఎర్రిస్వామి గ్రామంలో సుమారు 250కి పైగా నిరుపేద కుటుంబాలు వసతిహీనులుగా ఉన్నారని, చిన్నపాటి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని, తక్షణమే వారిని గుర్తించి నివేషణ స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో చదువుకున్న నిరుద్యోగ యువకుల సంఖ్య అధికంగా ఉండడంతో స్థానికంగా ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, ఉద్యోగాల కోసం వారికి కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. గ్రామంలోని అన్ని సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, ఎంపీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే వారెవరూ గ్రామానికి రాలేదు. ఎన్నికల సందర్భంలో ప్రజల వద్దకు ఓటు అడిగేందుకు రాజకీయ నాయక ులు, గెలిచిన తర్వాత ఎంపీలు, ఎమ్మెల్యేలు గ్రామాల వైపు తిరిగి చూడరని, ఇది సిగ్గుచే టు అని ఆరోపించారు. గ్రామం లో చెరువు నిర్మాణం చేసేందుకు చాలినంత భూమి ఉన్నదని తెలిపిన ఆయన, సర్వేనంబర్ 557లో సుమారు 296కు పైగా ఎకరాల భూమి ఉన్నదని, ఈ భూమి తాగునీటి చెరువును నిర్మించేందుకు అనుకూలంగా ఉన్నదని, అనేక సంవత్సరాలుగా ఇక్కడ చెరువు నిర్మాణం తలపెట్టినట్లు, అయితే నేటి వరకు ఆచరణకు నోచుకోలేదని తెలిపా రు. శుద్ధీకరించిన నీటిని 15 రోజులకొకసారి గ్రామంలోని వార్డులకు సరఫరా చేస్తున్నారని తెలిపిన ఆయన, ఈ నీరు సేవించి వివిధ రోగాలకు గురవుతున్నారని, గతి లేక ప్రజలు ఈ నీటినే తాగుతున్నారన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లాధికారి తక్షణమే తాగునీటి సమస్య తీర్చేందుకు ముందుకు రావాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో డీవైఎఫ్ఐ జిల్లా సమితి నాయకులు పాల్గొన్నారు.

DOCUMENT MISSING

It has been informed that my client J.Bhaskar S/o J.Narayanappa, Krishnapuram, 8th Road, Tadipatri. He lost orginal documents of No's: 15675/2022, 2294/ 2022, 253/2017, 208/2006, 417/2001 Near Sub Registrar Office on 02-02-24. if anyone finds these documents please let me know or contact me. My Client Ph No: 7207795376.

H.MD.SHAHUL - HAQ, B.Com., L.L.B
Advcoate & Notary Public
Tadipatri. Cell: 9182452006

డాక్యుమెంట్లు పోయినవి

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా కృష్ణాపురం 8వ రోడ్డులో నివాసముంటున్న నా క్లయింటు అయిన జె.భాస్కర్ S/o జె.నారాయణప్ప, 02-02-2024వ తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర జిరాక్స్ కోసం వచ్చి Doc No's 15675/2022, 2294/2022, 253/2017, 208/2006, 417/2001లను పోగొట్టుకున్నారు. ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు గానీ, నాకు గానీ తెలియజేయ వలయునని కోరుచున్నాము.

నా క్లయింట్ ఫోన్ నెం: 7207795376

H. MD. SHAHUL-HAQ, B.Com.,L.L.B.
Cell: 9182452006

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ We, Chitrasedu Mahesh and Nallam Jahnavi, our son Chitrachedu Vihaan (old name), Kotanka (v), Garladinne (M), Anantapur-515731. Changing our son name from Chitrachedu Vihaan (old name) to Chitrasedu Vihaan (new name). Henceforth, Our son being called as CHITRASEDU VIHAAN for all purposes.

(Ro.No. 49272)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్

సభకు హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు

(మొదటి పేజీ తరువాయి) నేనురెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు 16 ఎకరాలు పరిశ్రమల కోసం తీసుకొచ్చాకానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా అందులో పరిశ్ర మల స్థాపించలేదన్నారు. ఉపాధి అవకా శాలు కల్పించలేదన్నారు. వచ్చే ఐదేళ్లలో పరిశ్రమలు స్థాపించి నియోజక వర్గంలో నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించేలా చూస్తామన్నారు. ప్రజల వద్దకు స్పష్టమైన మేనిఫెస్టోతో మడకశిర నియోజ కవర్గ అభివృద్ధికైక ఆంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాటుపడుతోందని భరోసా హామీ ఇస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా సుధాకర్‌ని గెలపించుకుంటే ఢిల్లీలో నాకున్న పరిచయాలతో ఈ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు నరసింహమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, మండల పట్టణ కన్వీనర్లు బాబు, మంజునాథ్, నాగరాజు, డాక్టర్ రవిశంకర్, ఆవుల నాగరాజు, చౌడప్ప, శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నాగమ్మ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

04ATP14_04ATP14.qxd 14-03-2024 PM 11:12 Page 1

కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కందికుంట యశోధ దేవి

- రెండవ జాబితాలో చోటు - నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాల్లో మునిగి తేలుతున్న టిడిపి శ్రేణులు
- పట్టణంలో భారీ స్థాయిలో బాణా సంచాలు పేల్చుతున్న నాయకులు, కార్యకర్తలు

కదిరి, మార్చి 14 ప్రభాతవార్త

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి, కందికుంట యశోధదేవిని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రెండవ జాబితా లో అధికారికంగా ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాల్లో మునిగితేలారు. గురువారం పట్టణంలోని కాలేజ్ సర్కిల్, అంబేద్కర్, జిమాన్ సర్కిల్‌లో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి, యశోధ దేవికి ఎమ్మెల్యే టికెట్ కేటా యించడం హర్షించ దగ్గ విషయమని అఖండ మెజార్టీతో గెలిపించు కుంటా మని ఆ పార్టీ నాయకులు తెలిపారు. కందికుంట యశోధ దేవి ఇప్పటికే మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గురువారం మున్సిపల్ ఫరిధిలోని 30వ వార్డులోని వివిధ కాలనీల్లో పర్య టించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారం చ ఏపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీల సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. అధిష్టానం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ప్రకటి ంచడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

కదిరిలో మొదటి సారిగా మ హిళకు చోటు : కదిరి నియోజకవర్గ చరిత్రలో ఏనాడూ లేని విధంగా మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ అభ్యరి గా మహిళకు అవకాశం కల్పించారు. తెలుగుదేశం , కాంగ్రెస్ వైసీపీల తోపా టు పలు పార్టీలు పురుష అభ్యర్థులకే సీటు కేటాయించడం తప్ప మహిళలకు కేటాయించిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మహిళకు చోటు కల్పిం చడం పట్ల ఆ పార్టీ నాయకులతోపాటు ప్రజా సంఘాలు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కందికుంట నారాయణమ్మ ట్రస్టును ఏర్పాటు చేసి చైర్మన్‌గా బాధ్యతలు తీసుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నియో జకవర్గ వర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ తమదైన ముద్ర వే సుకున్నారు. ముఖ యంగా గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొన్న సమయ ంలో ట్రస్టు ద్వారా సొంతనిధులతో బోరు బావులు తవ్వించి తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పరిష్క రించారు. పేద పిల్లలకు అండగా నిలబడుతూ.. విద్యా పరంగా సహాయ సహకాలు అంద

కదిరి టిడిపి అభ్యర్థిగా ఎంపికైన యశోధ దేవి

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి యశోధదేవి

ఇంచడంతో వారు చూపు తున్న చొరవ మరువలేనిదని పలువురు తెలిపారు. పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముం దుకు సాగుతున్నారు. కరోనా విపత్కర సమ యంలో మేమున్నామంటూ ప్రజలకు అండగా నిలబడి సహాయ సహకా రా లు అందించారు. కరోనా మహమ్మారితో మృతి చెందిన కుటుంబాలకు భరోసా కల్పించి ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వ హించడానికి సిద్ధంగా ఉన్నామని అందుకు తగిన ప్రణాళికలు రూపొం దించామని నిర్వహకులు తెలిపారు.

ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో దూకుడు : గత 20 రోజులుగా కదిరి మున్సిపాలిటీలో పలు వార్డుల ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి సొంతంగా పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇంటింటికీ తిరుగుతూ వైకాపా విధానాలను వ్యతిరేకిస్తూ తెలుగుదేశ: పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ము ందుకు సాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ గెలుపుకు కృషిచేయాలని అభ్య ర్థించారు. కందికుంట యశోధ దేవి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రజ ల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నారు. కదిరి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతామని ఎన్నికల ప్రచారంలో యశోధ దేవి హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమం నినాదంతో ప్రజల్లోకి.. : నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగాకందికుంట యశోధ దేవి ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. టిడిపి అధికారాన్ని చేపట్టిన తర్వాత ని యోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చొరవ తీసుకుంటామిన భరోసా నిస్తూ ముందుకు సాగుతున్నారు.

ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన మెట్టు

రాయదుర్గం రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో భాగంగా ప్రతి గ్రామంలోను నూతన భవనాలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా, విలేజ్‌క్లీనిక్ తదితర నూతన భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలో నాగిరెడ్డిపల్లిలో గ్రామంలో సచివాలయం, వేపరాళ గ్రామంలో గ్రామ సచ్చివాలయం, మల్లాపురం గ్రామంలో గ్రామ సచివాలయ భవనం, డి.కొండా పురంలో గ్రామ సచివాలయ భవనం, పల్లేపల్లిలో రైతు భరోసా కేంద్రాలను గురువవారం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందా లంటే గ్రామ సచివాలయ సిబ్బంది ఏర్పాటుచేసి ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత సీఎం జగన్‌మో హన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే రైతులు, గ్రామ ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు మండల కేంద్రంలో అధికారుల వద్దకు కిలోమీటర్ల మేర ఆటోలు, బస్సులు ప్రయాణంచేసి ఇబ్బంది పడి పదిసార్లు తిరిగినా తమ సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు కష్టంగా ఉండేదని నేడు దేశంలో లేని విధంగా గ్రామ సచివాలయం ద్వారా తమ గ్రామాల్లోనే తమ సమస్యను పరిష్కరించుకునే విధంగా మన ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని సచివా లయ వ్యవస్థను తీసుకువ చ్చార న్నారు. మరో ఐదేళ్లు ఆయన మనకు సేవలు అందించాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, నాపై నమ్మకం ఉంచి నన్ను రాయదుర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలచి ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి విద్యావతి, ఎంపిడిఓ టి.అల్లాబకాష్, ఆయా గ్రామాల వైయస్‌ఆర్‌సిపి సర్పం చులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంబిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

ఎన్ని విభేదాలు ఉన్నా కలిసి కట్టుగా పనిచేసి సైకో పాలనకు చరమగీతం పాడుదాం

- శింగనమలను చంద్రబాబుకు బహుమతిగా ఇద్దాం - శింగనమల తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, మార్చి 14 ప్రభాతవార్త

ఎన్ని విభేదాలు వున్నా కలిసికట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నిక ల్లో సైకో పాలనకు చరమగీతం పాడి శింగనమల నియోజక వర్గా న్ని తేదేపా జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇవ్వాలని తెలుగుదే శం పార్టీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని కడవకల్లు గ్రామంలో గురువారం ఎన్నికల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిం చారు. ముందుగా కడవకల్లు బస్టాండ్ సర్కిల్ నుండి కాశిరెడ్డినా యన ఆశ్రమం వరకు ర్యాలీ పూలవర్షం కురిపిస్తూ బాణసంచా పేల్చుతూ డప్పువాయిద్యాల మధ్య ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ తనకు బిజెపి, జనసేన పార్టీలతో పాటు ద్విసభ్య కమిటీ సభ్యుల అండతో తన గెలుపును ఎవరూ ఆపలేరని మన భవిష్యత్తు మన గ్యారెంటీ అని శింగనమలలో టిడిపి జెండా రెపరెపలాడబోతోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్పా వేరే మార్గం లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలను దీక్షలా తీసుకుని జగన్ పాలనను దించాలన్న సంకల్పంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. మనం స్వేచ్ఛలేని పాలనలో బ్రతుకుతున్నామని ఈ పాలనలో అరాచకాలను మహిళలు చూడలేకున్నారన్నారు. జగన్ సిద్ధం సభలన్నీ అప ద్ధం సభలని టిడిపి గెలుపుకు మీరందరు సంసిద్ధం కావాల న్నారు. శింగ నమల నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కుటుంబపాలన కొనసాగించారని సొంత పా ర్టీ కార్యకర్తలనే పట్టించుకున్న పాపానపోలేదన్నారు. తనను నమ్ముకున్న వారికి వమ్ము చేయనని మీ ఆడ బిడ్డగా భావించి తన గెలుపు కోసం అందరూ ఒక్కటై ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరె డ్డి, జనసే న జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర య్య, నియోజకవర్గం ఇన్‌చార్జ్ మురళీకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి శింగనమల నియోజకవర్గం కార్యదర్శి శ్రీని వాసులరెడ్డి, మండల తేదేపా నాయకులు కులశేఖర్‌రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, సుదర్శన్‌నాయుడు, బాలరంగయ్య, శివశంకర్‌రెడ్డి, గోపా ల్‌రెడ్డి, గోవర్ధన్ రాజు, రవికుమార్‌రెడ్డి, రామచం ద్ర, విజయ్, రవినాయుడు, వెంకటరెడ్డి, ప్రసాద్‌నాయుడు, సత్యనారా యణరెడ్డి, ఎల్‌కె చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు

ఏపిపిఎస్‌సిలో 150 కోట్ల కుంభకోణం

- సంతలో పశువులను అమ్ముకున్నట్లు జగన్‌రెడ్డి ఏపిపిఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారు - గ్రూప్-I మెయిన్స్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వ అక్రమాలు హై కోర్టులో బహిర్గతం - నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 14 ప్రభాతవార్త

సంతలో పశువులను అమ్ముకున్నట్లు జగన్‌రెడ్డి అండ్ కో ఉద్యోగాలను అమ్ముతున్నారని ఒక్కొ డిప్యూటీ కలెక్టర్ పోస్టును 2.50 కోట్లకు, ఒక డిఎస్పీ పోస్టును 1.50 కోట్లకు, 30 డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 25 డిఎస్పీ పోస్టులు అక్రమంగా భర్తీ చేశారు. మొత్తం 150 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గ్రూప్-1 మెయిన్స్‌లో పెద్ద ఎత్తున అక్ర మాలు జరిగాయని, ఆ నోటిఫికేషన్ ద్వారా నియామకమై ప్రస్తుతం వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 162 మంది నియామకాలు చెల్లవని మళ్లీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహించి ఆరు నెలల్లోపు నియామక ప్రక్రియ పూర్తి చేయాలని హై కోర్టు తీర్పును ఇచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం 2018 డిసెంబర్ 31న 162 గ్రూప్-1 ఉద్యోగాల నోటిఫికేషన్ జీరి చేసింది, తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రిలిమ్స్ ఎగ్జామ్స్ మే 27-2019, మెయిన్ ఎగ్జామ్ 14-2022 నిర్వహించి పెద్ద ఎత్తున అక్రమా లకు పాల్పడినట్లు తెలిపారు. సాంప్రదాయంగా అనుసరిస్తున్న మూల్యా ంఖనం కాకుండా తమ వారికి ఉద్యోగాలు కట్టబెట్టేందుకు ప్లాన్ చేసి మరీ డిజిటల్ వాల్యూషన్ చేశారని, నిర్ణీత సమ యంలో ఫలితాలు ప్రకటించకుండా ఫలి తాలను తొక్కి పెట్టి 2022 మార్చి 25 నుంచి మ్యాన్యువల్ పద్ధతిలో మూల్యాంఖనం మొ దలు పెట్టినట్లు ఎపిపిఎస్సీ కోర్టుకు అఫి డవి ట్ దాఖలు చేసిందన్నారు. నేటి కుంభకో ణా నికి పాల్పడిన ఏపి పిఎస్సీ సెక్రెటరీ పిఎస్ ఆర్ ఆంజనేయులు, చైర్మన్ గౌత మ్ సవాంగ్‌పై తక్షణ మేచర్యలు తీసుకో వాలని, అలాగే ఏపీ ప్రజానీకం కూడా ఎపిపిఎస్సీలో జరిగిన కుంభ కోణ ంలో జగన్‌రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని, జగన్‌మోహన్‌రెడ్డికి ఏ మా త్రం నైతిక విలువలు ఉన్నా, విశ్వసనీ యత ఉన్నా తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలని ఆమె విమర్శిం చారు.

నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- సంబంధిత అధికారులకు అదేశించిన జిల్లా కలెక్టర్ బి.గౌతమి
- ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయా సెంటర్ల పరిశీలన

ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేం ద్రం, స్ట్రాంగ్ రూమ్‌లలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమి సం బంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ సాధారణ ఎన్ని కల కోసం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం కమీషనింగ్ కోసం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యం.గౌతమి మా ట్లాడుతూ ఎన్నికల కోసం అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, డిస్ట్రి బ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం కమీషనింగ్ కోసం త్వరలి తగతి న ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో పేయింటింగ్ పను లు పూర్తి చేయాలని డీఈఓను ఆదేశించారు. ఎన్నికల కోసం అన్నివిధాల సిద్ధం గా ఉండేందు వసతుల కల్పన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్, ఈఆర్వో శిరీష, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డీఈఓ వరలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ యం.గౌతమి

కలెక్టర్ యం.గౌతమికు మ్యాప్ చూపిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

సంక్షేమం, అభివృద్ధి వైసీపీ నినాదం - అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమమే రానున్న ఎన్నికల్లో వైసీపీ నినాదమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 20వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పోరేటర్ లావణ్యలతో కలిసి వెళ్లి వైసీపీ పాల నలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహ దారులు మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేశామన్నారు. గత పాలకులు వరా లుగా విడిపోయి నగర అభివృద్ధిని విస్మరిస్తే నేడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నగరాభివృద్ధి చేపట్టా మన్నారు. కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమాన్ని ఆపకుండా అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ప్రజలంతా వైసీపీని ఆదరిస్తు న్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం సాధిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరె డ ఇడ, బిసి సెల్ రీజన ల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, మైనార్టీ విభాగం జిల్లా అ ధ్యక్షులు సైఫుల్లా బేగ్‌తో పా టు పలువురు కార్పోరే టర్లు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

చిత్తూరు జిల్లా ఆటలు ఇక్కడ ఆడొద్దు..! ః దేవదాయ శాఖ ఈవోకు ఏసీ చీవాట్లు

యాడికి(తాడిపత్రి), మార్చి 14, ప్రభాతవార్తః చెన్నకేశవస్వామి ఆలయ భూముల రికార్డుల నిర్వహణపైనా, వాటి అప్పగింతపైనా దేవదాయ శాఖ ఈవో దుర్గాప్రసాద్ నిర్లక్ష్యం వహిస్తుండటంపై దేవదాయ శాఖ ఏసీ ఆదికేశ వులు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సమాచారం కోసం ఫోన్ చేసినా స్పందించకపోవడం పట్ల ఆయన స్పందిస్తూ ' నీ చిత్తూరు జిల్లా గే మ్స్ ఇక్కడ ఆడొద్దు..నేను ఇక్కడ లోకల్, ఇక్కడ పనిచేయడం నీకిష్టం లేక పోతే నీ సొంత జిల్లాకు వెళ్లిపో..మూడు సార్లు సస్పెండ్ అయినా మార్పు రాదా..' అంటూ ఈఓపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. యాడికి చెన్న కేశవస్వామి ఆలయ భూముల రికార్డులు పరిశీలిద్దామంటే నీ నుంచి స్పందన లేదని, ప్రభుత్వం రూ. కోట్లు నిధులిస్తున్నా ఆలయాల పురోగతి పట్ల నిర్లక్ష్య ం వహించడం ఏమిటని ఆయన ఈఓను గ్రామపెద్దల ఎదుట మందలి ంచా రు. ఎకరం రూ.10 లక్షలకు పైగా విలువ చేస్తున్న ఆలయ భూముల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఆయన ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్థానికులు తరచూ ఫోన్‌లు చేస్తు న్నా వివరణ అడుగుదామంటే ఈవోగా నీ స్పందనే ఉండదని ఆయన అసహ నం ప్రదర్శించారు. చెన్నకేశవుని ఆలయ భూముల రికార్డుల భద్రత ఈవోగా నీ బాధ్యత కాదా అని, వాటిని పరిశీలించి ఏవైనా సలహాలి దా మంటే స్పందనే ఉండదని, అందుబాటులో ఉండవని ఈఓ పై ఏసీ ఆగ్రహం వ్యక్తం చేశాం ః. ఆర్చకునికి 12 నెలలుగా గౌ రవవేతనం ఇవ్వడం లేదంటే నీవు ఏమి చర్యలు తీసుకు న్నా వని ఏఈని ప్రశ్నించారు. మండ లంలోని ఆలయ భూములు ఎన్ని నెలలుగా వేలం వేయడం లేదని, చెన్నకేశ వుని భూములు వందల ఎకరాలు ఉన్నప్పటికీ ఆ వివరాలేవీ నీవద్ద ఎందుకు లేవని ఆయన ఈఓను ప్రశ్నించారు. నిన్ను మరోసారి సస్పెండ్ చేయడం పెద్దపని కాదని, ఇప్పటి నుంచైనా పద్ధతి మార్చుకోవాలని ఈఓను హెచ్చరిం చారు.అనంతరం గ్రామ పెద్దలు బొంబాయి రమేష్ నాయుడు, కా సా చంద్ర మోహన్, బొంబాయి రామిరెడ్డి, ప్రధానార్చకులు హరికృష్ణ శర్మ తదితరులు ఏసీని ఘనంగా సత్కరించి చెన్నకేశవుని ఉత్సవాలకు ఆహ్వానించారు.

ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏసీ ఆదికేశవులునాయుడు

ఓటమి భయంతో ప్రలోబాల పర్వానికి తెరలేపిన పయ్యావుల కేశవ్

- కేశవ్ ప్రలోబాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 14 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భావనతోనే ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రలోబాల పర్వానికి తెర లేపారని మాజీ ఎమ్మెల్యే, ఉరవ కొండ వైకాపా ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాల యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ మాలగుండ్ల శంకర్‌నారాయణ, జిల్లా అధ్య క్షులు పైలా నరసింహయ్య, సీనియర్ నేత కెవి.రమణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉరవకొండ ఎమ్మెల్యేగా గత ఐదేళ్లుగా ఏనాడూ ప్రజల మధ్య లేకుండా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో లేకుండా పిఎసి చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకుని పెద్ద ఎత్తున అవినీతి కార్యకలాపాలకే ప్రాధాన్యత ఇచ్చార న్నారు. ప్రజలంతా వైసీపీ వెంటనే ఉన్నారని, ప్రధానంగా మహిళలు మరో మారు వైసీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థి తుల్లో మహిళా ఓ టర్లను ప్రలోభ పెట్టేందుకు చీరలతోపాటు ప్రచార సామా గ్రిని ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని పయ్యావుల కేశవ్ చేపట్టారన్నారు. పయ్యావుల కేశవ్ బరి తెగించి ఇటీవల జరిగిన శంకరావ సభలోనే మూడు రోజుల్లో కావాల్సిన సరంజామ అంతా మీకు చేరుతుంది. వాటిని పకడ్బందీగా పంపిణ చేయాల ని మాట్లాడిన మాటలు వైరల్‌గా మారా యన్నారు. అవినీతి సొమ్ముతో ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శి ంచారు. గతంలో కూడా దొంగ ఓట్లతో గెలుపొందారని, పకడ్బందీగా వాటిని తొలగించే ప్రయత ంన చేస్తే అధికారు లను బెదిరించి దొంగ ఓట్లను కాపాడ ంకునే ప్రయత్నం చేశారని ఆరోపిం చారు. పయ్యావుల కేశవ్ ప్రలోభాల పర్వంపై ఆధారాలతో సహా ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసా మని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం కూడా ప య్యావుల కేశవ్‌పై కఠిన చర్య లు తీసుకోవాలని ఆయ న డిమాండ్ చేశారు. అనం తపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాల గుండ్ల శంకర్‌నారాయణ మాట్లాడుతూ.. మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తూ వారిని కించ పరిచేలా పయ్యావుల కేశవ్ చీరలపంపిణీ కార్యక్రమం చేపడుతుండటం సిగ్గు చేటు అన్నారు. ప్రజా స్వామ్య పద్ధతిలో గెలుపొందే ధైర్యం పయ్యా వుల కేశవ్‌కు లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు వైసీపీ వెంటనే ఉన్నార న్నారు. పయ్యావుల కేశవ్ ఎన్ని ప్రలోభాలకు పాల్పడిన ఉరవకొండ నియోజ కవర్గంలో వైసీపీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్‌ప్రలోభాల ఫోటోలను వారు ప్రదర్శించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

వై.లలితమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శ

ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి, దివంగత మాజీ ఎమ్మె ల్యే వై.భీమరెడ్డి సతీమణి వై.లలితమ్మ భౌతిక కాయానికి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి నివాళుల ర్పించారు. వై.లలితమ్మ అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసింది. ఈక్రమంలోనే వజ్రకరూరు మండలంలోని ఎమ్మెల్సీ స్వగ్రామమైన కొనకొండ్లలోని ఎమ్మెల్సీ స్వగృహానికి చేరుకున్న వారు వై.లలితమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ, కాం